శుక్రవారం 20-09-2024

# ముందడుగు

దినపత్రిక


సంపుటి: 1, సంచిక: 461 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com



ఉగ్రవాది కేసులో.. మమ్మల్ని ప్రశ్నిస్తారా..

మిగతా 2లో



కొత్త అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ప్రారంభం

మిగతా 3లో



300 మంది హోంగార్డులను తొలగించారు

మిగతా 3లో



ఆర్నెల్లు సోషల్ మీడియాకు దూరమయ్యా

మిగతా 4లో



## కశ్మీర్ యువత చేతిలో పుస్తకాలు, పెన్నులు

- ఇప్పుడు యువత నిస్సహాయులు కాదు
- ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసిన ప్రతిపక్షాలు
- శ్రీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో మోడీ

ముందడుగు జాతీయం:

దేశంలోని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తమ సొంత ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేశారని ప్రధాని మోడీ దుయ్యబట్టారు. వారి స్వార్థం కారణంగా కశ్మీరీ ప్రజలకు పెను నష్టం వాటిల్లిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ గురువారం జమ్మూకశ్మీర్‌లో పర్యటించారు. శ్రీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. "1980ల్లో ఏం జరిగిందో మర్చిపోయారా? ఆ మూడు పార్టీలు (కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ) జమ్మూకశ్మీర్‌ను వారి సొంత సామ్రాజ్యంగా భావించాయి. ఆ మూడు కుటుంబాల (గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా కుటుంబం) వారు కాకుండా ఇంకెవర్నీ

మిగతా 2లో

37 వేల తీర్పులను హిందీలోకి

## అనువదించాం

వివిధ భాషల్లోకి తీర్పులను అనువదించే ప్రక్రియ సాగుతోంది

సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ వెల్లడి



ముందడుగు జాతీయం:

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు సుప్రీం కోర్టు వెలువరించిన వాటిలో దాదాపు 37 వేల తీర్పులను ఇప్పటి వరకు హిందీలోకి అనువదించినట్లు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తాజాగా వెల్లడించారు. వివిధ భారతీయ భాషల్లోకి తీర్పులను అనువదించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. సుప్రీంకోర్టు ఇప్పటివరకు ఇచ్చిన తీర్పుల్లో ఎక్కువగా హిందీలోకి అనువదించగా.. ఆ తర్వాతి స్థానంలో తమిళం ఉన్నట్లు వెల్లడించారు. ఓ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం వెల్లడించింది. రాజ్యాంగం గుర్తించిన

మిగతా 2లో

పాకిస్థాన్, కాంగ్రెస్‌లు

## ఒకే గొంతు వినిపిస్తాయి

దేశ వ్యతిరేక శక్తులతో హస్తం పార్టీ చేతులు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా

ముందడుగు జాతీయం:

కాంగ్రెస్ పార్టీ వైఖరి మరోసారి తేటతెల్లమైందని, పాకిస్థాన్, కాంగ్రెస్‌లు ఎప్పుడూ ఒకే గొంతుక వినిపిస్తాయనడానికి ఇదో నిదర్శనమని కేంద్ర హోంమంత్రి

మిగతా 2లో




## ఢిల్లీ సీఎంగా 21న అతిశీ ప్రమాణం

అధికారికంగా వెల్లడించిన ఆప్ పార్టీ

ముందడుగు ఢిల్లీ:

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన ఆతిశీ ఢిల్లీ ముఖ్యమంత్రిగా సెప్టెంబరు 21న ప్రమాణం చేయనున్నారు. ఈమేరకు పార్టీ గురువారం అధికారికంగా వెల్లడించింది. ఆమెతో పాటు పలువురు నేతలు కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపింది.

మిగతా 2లో



ముందడుగు
శుక్రవారం, 20-09-2024, హైదరాబాద్

# ఢిల్లీ సీఎంగా 21న అతిశీ ప్రమాణం

## అధికారికంగా వెల్లడించిన ఆప్ పార్టీ

(మొదటిపేజీ తరువాయి)

ఈసారి డిప్యూటీ సీఎంగా ఎవర్నీ నియమించే అవకాశాలు కన్పించట్లేదు. మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని.. జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ .. సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తదుపరి ముఖ్యమంత్రిగా ఆతిశీ పేరును ప్రతిపాదించగా.. ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతివ్వాలంటూ ఆతిశీ.. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కోరారు. ఆయన అంగీకరించడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ఆప్ సిద్ధమైంది.



# కశ్మీర్ యువత చేతిలో పుస్తకాలు, పెన్నులు

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయాల్లోకి రానిచ్చేవారు కాదు. విద్యకు దూరమైన మన యువత చేతిలో వారు రాళ్లు పెట్టారు. వారి స్వప్రయోజనాల కోసం మన పిల్లల భవిష్యత్తు నాశనం చేస్తున్నారు. జమ్మూకశ్మీర్‌పై కుట్రలు చేసే ప్రతి శక్తినీ ఓడించి తీరుతాం" అని మోడీ అన్నారు.

ఈ సందర్భంగా ఇటీవల జరిగిన తొలి విడత ఎన్నికల్లో (**Jammu and Kashmir Assembly Elections**) భారీగా ఓటింగ్ శాతం నమోదవ్వడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. "ఇప్పుడు జమ్మూకశ్మీర్ యువత నిస్సహాయులు కాదు. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు. వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. అంతేకాదు. ఇక్కడి ప్రజలు ఎలాంటి భయం, బెరుకు లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. రెండో విడతలోనూ మరింత ఎక్కువ మంది ఈ ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని సరికొత్త రికార్డులు సృష్టించాలి" అని మోడీ పిలుపునిచ్చారు.

# 37 వేల తీర్పులను హిందీలోకి అనువదించాం

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతీయ భాషల్లోకి తీర్పులను అనువదిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో పొందుపర్చిన 22 భాషల్లోకి అనువదిస్తున్నట్టు తెలిపారు. అతి త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. విచారణ సమయంలో ఈఎస్‌సీఆర్ ఉపయోగించి పాత తీర్పులను ప్రస్తావించాలని న్యాయవాదులకు జస్టిస్ డీవై చంద్రచూడ్ సూచించారు. ఈఎస్‌సీఆర్ ద్వారా సుప్రీంకోర్టు తీర్పులను ఉచితంగా పొందేందుకు సామాన్య ప్రజలు, న్యాయ విద్యార్థులకూ వీలు కల్పించింది. ఈ ప్రాజెక్టును 2023లో ప్రారంభించింది.

# పాకిస్థాన్, కాంగ్రెస్‌లు ఒకే గొంతు వినిపిస్తాయి

(మొదటిపేజీ తరువాయి)

అమిత్ షా అన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో హస్తం పార్టీ చేతులు కలుపుతుందని ఆరోపించారు. ఆర్టికల్ 370 పునరుద్ధరణ విషయంలో పాకిస్థాన్ ప్రభుత్వానిది కాంగ్రెస్‌నేషనల్ కాన్ఫరెన్స్ కూటమిది ఒకే మాటని పాక్ రక్షణశాఖ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు.



"ఆర్టికల్ 370, 35ఏల పునరుద్ధరణ విషయంలో పాకిస్థాన్ రక్షణ మంత్రి వ్యాఖ్యలతో కాంగ్రెస్, జేకేఎన్‌సీ వైఖరి మరోసారి బయటపడింది. పాకిస్థాన్, కాంగ్రెస్‌కు ఒకే విధమైన ఉద్దేశాలు, ఒకే అజెండాలున్నాయని ఈ ప్రకటన మరోసారి స్పష్టం చేసింది. దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీస్తూ, భారత వ్యతిరేక శక్తులకు రాహుల్ గాంధీ అండగా నిలుస్తున్నారు. కొన్నేళ్లుగా ఇలాగే వ్యవహరిస్తున్నారు" అని పేర్కొన్నారు. పాకిస్థాన్‌పై వైమానిక లేదా సర్జికల్ స్ట్రైక్స్‌కు ఆధారాలు చూపించాలని అడగడం, భారత సైన్యంపై ఆయన అభ్యంతరకర విషయాలు మాట్లాడటం చూస్తుంటే పాకిస్థాన్‌కాంగ్రెస్‌ల గొంతుక ఒక్కటేనని అర్థమవుతోందని దుయ్యబట్టారు.

# ఉగ్రవాది కేసులో.. మమ్మల్ని ప్రశ్నిస్తారా..

## యూఎస్ కోర్టు సమన్లపై భారత స్పందన



ముందడుగు జాతీయం:

యూఎస్ కోర్టు ఉగ్రవాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ కేసులో సమన్లు జారీచేయడంపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. హత్య చేసేందుకు కుట్ర పన్నారంటూ ఆరోపిస్తూ పన్నూ దావా వేయడాన్ని వ్యతిరేకించింది. అతడొక ఉగ్రవాది అని, అతడి కేసులో తమను ప్రశ్నించడమేంటని తప్పుపట్టింది. ఇది పూర్తిగా అసమంజసమని వ్యాఖ్యానించింది. ఈ మేరకు విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ మీడియాతో మాట్లాడారు. ఇంతకుముందు చెప్పినట్టుగానే..ఇవన్నీ అసమంజసమైన, తప్పుడు ఆరోపణలు అని మరోసారి స్పష్టం చేస్తున్నాం. ఈ కేసు వేసిన వ్యక్తి ఎవరో మీకు మరోసారి గుర్తు చేస్తున్నాను. ఈ కేసు వెనక ఉన్న వ్యక్తి ప్రాతినిధ్యం వహించే సంస్థ చట్టవిరుద్ధమైనదనే వాస్తవం మీకు తెలుసు" అని స్పష్టంచేశారు.

అమెరికా గడ్డపై పన్నూ హత్యకు కుట్ర జరిగిందని, దాన్ని తాము భగ్నం చేశామని అగ్రరాజ్యం వెల్లడించిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వ ఉద్యోగితో కలిసి పన్నూను హత్య చేసేందుకు భారతీయుడు నిఖిల్ సుపారీ ఇచ్చారని అమెరికా ప్రాసిక్యూటర్లు అభియోగాలు మోపారు. అమెరికా సూచనల మేరకే తాము గుప్తాను అరెస్టు చేసినట్లు చెక్ అధికారులు వెల్లడించారు. ఈ కేసులో భాగంగా తర్వాత అతడిని అమెరికాకు అప్పగించారు. ఇలాంటి కుట్రల్లో తమ పాత్ర ఏమీ లేదని ఇప్పటికే భారత ప్రభుత్వం స్పష్టంచేసింది. ఈ ఆరోపణలపై దర్యాప్తు కూడా ప్రారంభించింది.

# 'ఎమర్జెన్సీ' పై నిర్ణయం తీసుకోండి

### కేంద్ర సెన్సార్ బోర్డ్ వైఖరిపై బాంబే హైకోర్టు అసంతృప్తి

కంగనారనౌత్ నటించిన 'ఎమర్జెన్సీ' చిత్ర విడుదలకు కేంద్ర సెన్సార్ బోర్డ్ బ్రేకులు వేసిన విషయం తెలిసిందే. ముందస్తుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ సినిమా ఈ నెల 6న విడుదలకావాల్సి ఉంది. 1975 77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సినిమాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. ఆమె దర్శకురాలు కూడా. అయితే ఈ సినిమాలో సిక్కుల మనోభావాలను కించపరిచే సన్నివేశాలు ఉన్నాయని, ఆపరేషన్ బ్లూస్టార్ నేపథ్యంలో తీసిన సన్నివేశాలు వివాదాస్పదంగా ఉన్నాయని సెన్సార్ బోర్డ్ విడుదలకు అనుమతిని నిరాకరించింది. ఈ నేపథ్యంలో బాంబే హైకోర్ట్ ఈ సినిమా విడుదలపై కీలక వ్యాఖ్యలు చేసింది. వచ్చే బుధవారంలోగా ఈ సినిమా రిలీజ్‌కు అనుమతినిచ్చే విషయంలో తుదినిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. 'ఎమర్జెన్సీ' సినిమా డాక్యుమెంటరీ కాదని, అదొక ఫిక్షనల్ కథాంశమని హైకోర్టు అభిప్రాయపడింది.

ముందడుగు
శుక్రవారం, 20-09-2024, హైదరాబాద్



# 300 మంది హోంగార్డులను తొలగించారు

- కోర్టు ఆర్డర్ ఉన్నా ఉద్యోగం ఇవ్వడం లేదు
- డీజీపీ కార్యాలయం వద్ద ఆవేదన

ముందడుగు హైదరాబాద్:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని... బాధిత హోంగార్డులు ప్రభుత్వాన్ని కోరారు. వివిధ కారణాలతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 300 మందిని సర్వీస్ నుంచి తొలగించారని బాధిత హోంగార్డులు తెలిపారు. తమను విధుల్లోకి తీసుకోవాలని కోర్టు ఆర్డర్ ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారంతా హైదరాబాద్ లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మీడియాతో మాట్లాడారు. కానిస్టేబుళ్లతో సమానంగా ఈవెంట్స్‌లో మెరిట్ సాధించి ఉద్యోగాలు పొందామని, విధులకు సరిగ్గా హాజరు కావడం లేదనే కారణంతో డిస్మిస్ చేశారన్నారు.

బిఆర్ఎస్ హయాంలో తమ గోడును మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం అదే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తమ హోంగార్డు ఒకరు ఆత్మహత్యకు పాల్పడగా.. అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పరామర్శించారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తమను విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. తొలగించిన హోంగార్డులకు ఉద్యోగాలిచ్చి, తమ కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కొత్త అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ప్రారంభం

## బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్



ముందడుగు హైదరాబాద్:

బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం కొత్తవయస్సు క్యాంపస్, వ్యవస్థాపక విద్యపై దృష్టి సారించింది. గురువారం హైదరాబాద్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో భవిష్యత్ వ్యవస్థాపకులకు సౌకర్యాలు కల్పించడానికి దాని 3 సంవత్సరాల ప్రోగ్రామ్ మరియు వారి క్యాంపస్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. విద్యార్థికేంద్రీకృత మరియు ఫలితంఆధారిత కార్యక్రమం భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా విభిన్న అభ్యాస ట్రాక్‌లను కలిగి ఉంది. బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వ్యవస్థాపకుడు పవన్ అల్లెనా ఈ కార్యక్రమం మరియు క్యాంపస్ ప్రారంభం గురించి తన ఆలోచనలను తెలియజేశారు, "తదుపరి తరం వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడం ద్వారా దేశంలో సమగ్ర వ్యాపార విద్యా పర్యావరణ వ్యవస్థను సృష్టించడం మా దీర్ఘకాలిక దృష్టి. బహుముఖ బోధన, ఆచరణాత్మక మరియు వాస్తవప్రపంచ అంతర్దృష్టి ద్వారా, మా లక్ష్యం భారతీయ గ్రాడ్యుయేట్‌లను వారి కెరీర్ లక్ష్యాలతో సమలేఖనం చేయడం మరియు వ్యవస్థాపకత మరియు అభివృద్ధి చెందుతున్న వృత్తిపరమైన మార్గాలను ప్రోత్సహించడానికి వారికి సౌకర్యాలు కల్పించడం సెంచరీ స్కిల్ సెట్‌లు, ఐడియా పిచింగ్ మరియు బిజినెస్ ప్లాన్ పోటీలతో సహా, కొత్త వెంచర్‌లకు మార్గం సుగమం చేస్తుంది."

# ఆడవేషంలో గజదొంగ పోలీసులకు ముప్పుతిప్పలు

ముందడుగు హైదరాబాద్:

కరుడు గట్టిన గజదొంగ రెండు తెలుగు రాష్ట్రాల్లో పోలీసులను ముప్పు తిప్పలు పెట్టసాగాడు. ఇప్పటికే పలు పోలీస్ స్టేషన్లలో 60కిపైగా కేసులు నమోదయ్యాయి. పోలీసులకు దొరక్కుండా.. ఒక్క ఆనవాలు కూడా మిగల్చకుండా చాకచక్యంగా చోరీలు చేయడంలో అతడు సిద్ధహస్తుడు. తాళం వేసిన ఇల్లే ఇతగాడి లక్ష్యం. అయితే చోరీలు చేయడంతో ఈ దొంగ గారి స్టైలే వేరు. మాస్కులు, విగ్గులు ధరించి ఆడ వేషంతో చోరీలు చేస్తూ పోలీసులను ముప్పుతిప్పలు పెట్టాడు. అయితే అనూహ్యంగా పోలీసులకు చిక్కడంతో ఇతగాడి బండారం బయటపడింది. రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం..

హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో సెప్టెంబర్ 4వ తేదీన ఓ ఇంట్లో 60 తులాల బంగారం చోరీకి గురైంది. అదే ఠాణా పరిధిలో తాళం వేసిన మరో ఇంట్లోనూ చోరీ జరిగింది. దీనిపై దృష్టి సారించిన సీసీఎస్, రాజేంద్రనగర్ క్రైమ్ పోలీసులు నిందితుడి కదలికలపై గట్టి నిఘా పెట్టారు. ఈ క్రమంలో భోజగుట్టకు చెందిన గుంజపోగు సుధాకర్ (33)ను పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. రాజేంద్రనగర్‌తో పాటు పేట్‌బషీర్‌బాగ్‌లో 2, రాయదుర్గంలో 1.. ఇలా మొత్తం 5 చోరీలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడి నుంచి 600 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ చోరీల్లో సుధాకర్‌తోపాటు అతడికి సహకరించిన బండారి శాంసన్, షాన్‌దేవ్ సాలొంకె, అమర్‌జీత్‌సింగ్, గుంజపోగు సురేష్‌లను అరెస్టు చేశారు.

## పలు పోలీస్ స్టేషన్లలో 60కిపైగా కేసులు







ముందడుగు
శుక్రవారం, 20-09-2024, హైదరాబాద్

## రికార్డ్ బ్రేకింగ్ వ్యూయర్‌షిప్‌ను సాధించిన
# బిగ్‌బాస్ తెలుగు సీజన్ 8




**ముందడుగు హైదరాబాద్:**

స్టార్ మా మరియు డిస్నీ+ హాట్‌స్టార్‌లలో 1 సెప్టెంబర్ 2024 నుండి ప్రసారమవుతున్న ఎండెమోల్‌షైన్ ఇండియా యొక్క బిగ్ బాస్ తెలుగు సీజన్ 8, దాని తొలి వారంలో రికార్డ్ బ్రేకింగ్ వ్యూయర్‌షిప్‌ను సాధించింది. సూపర్‌స్టార్ నాగార్జున వరుసగా ఆరవ సారి హోస్ట్‌గా తిరిగి రావడంతో, ప్రీమియర్ ఎపిసోడ్ ఆకట్టుకునే 18.9 టీవీఆర్ (హైదరాబాద్)ను సంపాదించి, రికార్డ్‌బ్రేకింగ్ హిట్‌గా సీజన్ స్థానాన్ని పదిలం చేసుకుంది. మొదటి వారంలో, ఈ షో విశేషమైన 5.9 బిలియన్ నిమిషాల వీక్షణను చూసింది, ఇది బిగ్ బాస్ తెలుగు చరిత్రలో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పింది.

ఈ ప్రారంభం యొక్క అఖండ విజయంపై ఎండెమోల్‌షైన్ ఇండియా, ఈవీపీ మరియు హెడ్ కంటెంట్, తెలుగు కన్నడ, తబస్సుమ్ జలీబ్ మాట్లాడుతూ "బిగ్ బాస్ తెలుగు సీజన్ 8కి అద్భుతమైన స్పందన రావడంతో మేము సంతోషంగా ఉన్నాం అన్నారు.

# మూడు రోజులుగా మంచులో చిక్కుకున్న సైనికుడు

## కాపాడిన రెస్క్యూ సిబ్బంది

**ముందడుగు జాతీయం:**

భారత్‌చైనా సరిహద్దులో కాపలా సైనికుడు మూడు రోజులుగా మంచులో చిక్కుకున్నాడు. అతడిని రెస్క్యూ సిబ్బంది కాపాడారు. ఈ విషయం తెలుసుకున్న సైనికుడి కుటుంబం ఊరట చెందింది. బీహార్‌లోని బక్సర్‌కు చెందిన అనిల్ రామ్, ఇండోటిబెటన్ బోర్డర్ పోలీస్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. భారత్‌చైనా సరిహద్దులో మున్సియారి నుంచి మిలామ్ వరకు గస్తీ కోసం మోహరించిన బృందంలో అతడు ఉన్నాడు.

మూడు రోజుల కిందట జవాన్ అనిల్ రామ్, పోర్టర్ దేవేంద్ర సింగ్ అదృశ్యమయ్యారు. ఈ విషయం తెలిసి వారి కుటుంబాలు ఆందోళన చెందాయి. ఈ నేపథ్యంలో రెస్క్యూ టీమ్ రంగంలోకి దిగింది. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ ఆ ప్రాంతంలో వెతికింది.



మరోవైపు జవాన్ అనిల్, అతడి పోర్టర్ దేవేంద్ర సింగ్, భారీ మంచు కారణంగా దారి తప్పారు. మంచులో చిక్కుకున్న వారిద్దరూ మున్సియారీకి 84 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక గుహలో ఆశ్రయం పొందారు. మూడు రోజులుగా ఆ గుహలోనే ఉన్నారు. రెస్క్యూ బృందం 36 గంటలపాటు వారి కోసం వెతికింది. ఎట్టకేలకు మూడో రోజు అనిల్, దేవేంద్రలను గుర్తించారు. మంచుతో కప్పి ఉన్న గుహ నుంచి వారిని కాపాడారు. జవాన్ అనిల్‌ను ఉత్తరాఖండ్‌లోని ఆర్మీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



# ఆర్నెల్లు సోషల్ మీడియాకు దూరమయ్యా

‘నేను చాలా స్ట్రాంగ్. పొగిడితే సంతోషిస్తా. విమర్శిస్తే వాటిని రాసుకొని సరిచేసుకుంటా. అంతేకానీ డీలా పడిపోయే కేరక్టర్ కాదు నాది.’ అంటున్నది ముంబై భామ సయీ మంజ్రేకర్. సల్మాన్ ‘దబాంగ్ 3’తో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ అందాలభామ తొలి సినిమాకే విమర్శలు ఎదుర్కొన్నది. ఆమెపై విమర్శలు రావడానికి కారణం.. తనకంటే 37ఏండ్లు పెద్దవాడైన సల్మాన్ సరసన నటించడమే. ఈ విషయంపై తాజా ఇంటర్వ్యూలో స్పందించింది సయీ మంజ్రేకర్. ‘సూపర్‌స్టార్ సల్మాన్‌తో తొలి సినిమా చేసే అవకాశం రావడం సామాన్యమైన విషయం కాదు. అందుకే.. ఆలోచించకుండా అంగీకరించా. అసలు ఆ టైమ్‌కి సినిమా అంటేనే నాకు తెలీదు. దానికితోడు పీఆర్ టీమ్ లేదు. నన్ను సిల్వర్‌స్క్రీన్‌పై చూసుకోవాలనే ఆ దుర్దా మాత్రం ఓ రేంజ్‌లో ఉండేది. ‘దబాంగ్ 3’తో నా కోరిక తీరింది. అయితే.. దానికి తోడు విమర్శలు కూడా వచ్చాయి. 37ఏండ్ల పెద్ద నటుడితో నటించావంటూ ట్రోల్ చేశారు. ఆ ట్రోలింగ్ ప్రభావం నాపై ఉండకూడదని ఆరునెలలు సోషల్‌మీడియాకు దూరంగా ఉన్నా. ప్రారంభంలో ఇలాంటి ఒడిదుడుకులు ఎవరికైనా సహజం’ అంటూ చెప్పకొచ్చింది సయీ మంజ్రేకర్.

ముందడుగు
శుక్రవారం,
20-09-2024,
హైదరాబాద్

# మనదేశంలో విడాకులకు వింత కారణాలు..

## చిన్న చిన్న కారణాలకు విడిపోతున్న జంటలు.. విడాకులకు కారణమైన కొన్ని వింత కారణాలు



ముందడుగు ప్రత్యేకం:

మన దేశంలో విడాకులు తీసుకునే భార్యాభర్తల సంఖ్య రోజురోజుకి పెరిగిపోతుంది. చిన్న, చిన్న వింత కారణాలే విడాకులకు కారణమవుతున్నాయి. కొంతమంది భార్యాభర్తలు విచిత్రమైన కారణాలతో విడాకుల కేసు ఫైల్ చేసి అందరిని ఆశ్చర్యపరిచారు. ఇవి ఒక కారణాలు, వీటికి కూడా విడాకులు తీసుకుంటారా అని ఆశ్చర్యపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. విడాకులకు కారణమైన వింత కారణాలు ఏంటో ఒకసారి పరిశీలిద్దాం..

### రోజూ మ్యాగీ చేస్తుందని..

కర్ణాటకలోని బళ్లారి జిల్లాకు చెందిన ఒక వ్యక్తి ఒక విచిత్రమైన కారణం చెబుతూ భార్య నుంచి విడాకులు కోరాడు. తన భార్య వంట సరిగా చేయదని చెప్పాడు. రోజూ బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ మీల్స్‌గా మ్యాగీనే చేసి పెట్టేదని వాపోయాడు. ఈ వంట తినలేక అతడు బాగా ఇబ్బంది పడ్డాడట. అందుకే విడాకులకు కేస్ ఫైల్ చేశాడు. చివరికి, వారిద్దరూ మ్యూచువల్ కన్సెంట్ తో విడాకులు తీసుకున్నారు.

### యూపీఎస్సీ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అవుతున్నాడని..

2019లో భోపాల్‌కు చెందిన ఒక మహిళ తన భర్త నుంచి విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించింది. ఆమె భర్త UPSC పరీక్షలకు చదువుకోవడంలో చాలా బిజీగా ఉన్నాడు. నాతో కలిసి ఉండడానికి టైం ఇవ్వడం లేదు. ఆయనతో కలిసి ఎక్కడికీ వెళ్లలేదు. తన బంధువులను కూడా కలవలేదు. UPSC పరీక్షలకు ప్రిపేర్ కావడం తప్ప వేరే ఏమీ పట్టించుకోలేదు. ఈ విషయం భోపాల్ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీలో జరిగిన కౌన్సెలింగ్ సమయంలో వెలుగులోకి వచ్చింది.

### లడ్డూలు మాత్రమే తినాలని టార్చర్

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, మీరట్ సిటీకి చెందిన ఒక కపుల్ పదేళ్లపాటు బాగానే కాపురం చేశారు. 'నా భార్య ఒక తాంత్రికుడిని నమ్మడం మొదలుపెట్టింది. ఆ తాంత్రికుడి సలహా మేరకు నన్ను లడ్డూలు తప్ప వేరే ఏదీ తిననివ్వలేదు. రోజూ ఉదయం, సాయంత్రం నాలుగు నాలుగు లడ్డూలు మాత్రమే ఇచ్చేది. వేరే ఏ ఆహారం ఇవ్వలేదు. ఇలా రోజూ లడ్డూలు మాత్రమే తినిపించడం వల్ల చాలా ఇబ్బంది పడ్డా. చివరికి, నా భార్య ప్రవర్తనతో విసిగిపోయా. అందుకే 10 ఏళ్ల పెళ్లి జీవితానికి ముగింపు పలకాలని నిర్ణయించుకున్నా.' అని వివరించారు.

### అపరిశుభ్రంగా ఉన్నందుకు డివోర్స్

ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ఒక మహిళ పెళ్లయిన కేవలం 40 రోజులకే తన భర్త నుంచి విడాకులు కోరింది. భర్తకు ఒంటి శుభ్రత అలవాట్లు లేవని, అతడి శరీరం నుంచి చెడు వాసన వస్తుందని ఆమె డివోర్స్ కోరింది. ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ అధికారులు విడాకులు ఎందుకు తీసుకుంటున్నావు అని ప్రశ్నిస్తే.. ఆ మనిషి నెలకు ఒకసారి లేదా రెండుసార్లు మాత్రమే స్నానం చేస్తాడని, వారానికి ఒకసారి గంగాజలం చల్లుకుంటాడని చెప్పింది.

### లైఫ్ పార్ట్‌నర్ ఎక్కువగా ప్రేమించాడని విడాకులు

ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ జిల్లాకు చెందిన ఒక మహిళ తన భర్తతో విడాకులు కోరుతూ షరియత్ కోర్టును ఆశ్రయించింది. భర్త తనను చాలా ప్రేమిస్తున్నాడని, తనతో ఎప్పుడూ గొడవ పడడని చెప్పింది. ఆమె మాటల్లో చెప్పాలంటే, భర్త ఆమెను 'చాలా ఎక్కువ ప్రేమిస్తున్నాడు'. కానీ ఆమె కారణం విన్న షరియా కోర్టు ఆమెకు విడాకులు ఇవ్వడానికి నిరాకరించింది. దీంతో ఆ మహిళ స్థానిక పంచాయతీని కూడా ఆశ్రయించింది. ఈ ఘటన గురించి తెలుసుకున్నాక మహిళలు ఏం కోరుకుంటారో ఎవరికీ అర్థం కాదని చాలామంది కామెంట్ చేశారు.